ఈ కార్యక్రమం పిల్లల జీవితాలు క్రమపద్ధతితో - క్రమశిక్షణలో నడప డానికి దోహదం చేస్తాయన్న విశ్వాసంతో ఏర్పాటు చేశారు అలనాటి పెద్దలు. ఆయాలు పసివాళ్ళ ఆలనా పాలనా చూడాలి- పాలుపట్టాలి- స్నానం చేయిం చాలి. స్కూలుకి వెళ్ళని పిల్లలని ఆడించాలి. పనివాళ్లు గదులు తుడవాలి. బట్ట లుతకాలి, అంట్లుతోమాలి, వంటవాడు వండాలి, వడ్డనవాడు వడ్డించాలి. గుమస్తా ప్రతిరోజూ శరణాలయానికి కావల్సిన దినుసులు, కూరలు అన్నీ తెప్పించాలి. వంట ఏర్పాటు సక్రమంగా జరిగేది చూడాలి. లెక్కలు రాయాలి, మేనేజరు నెలసరి ఖర్చు చూడాలి, రోజు కోసారి శరణాలయంలో అందరూ ఎవరిపని వారు చేస్తున్నదీ లేనిదీ చూసి వెళ్ళాలి.

ఇలా వ్యవహారం అంతా పకడ్బందీగా ఏర్పాటు చేశారు శరణాలయం ఆరం భించిన రోజులలో. కాని యిప్పుడు ఎవరిపనులు వారు చెయ్యరు.

ఇప్పుడు ఇదంతా కాగితాలలో తప్ప కార్యాచరణలో కనపడదు. ఉదయం 5 గంటలకి పిల్లలంతా లేవడం వరకు మాత్రం పాత ఆచారం ప్రకారం జరుగు తుంది. ఆరు గంటలకి ప్రార్థనా మందిరం చేరవలసిన పిల్లలకి వాళ్ళ పక్కలు తీసు కోడం, పెద్ద పిల్లలు చిన్నివాళ్ళ పక్కలు తీసి వాళ్ళచేత మొహాలు కడిగించడం, స్నానాలు చేసుకోడం, చేయించడం, గదులు తుడుచుకోడంతో ప్రార్థన టైము దాటి పోతుంది. పిల్లలంతా తమ తమ పనులు చేసుకుని వాళ్ళంతట వాళ్ళే ప్రార్థన చేసు కుంటారు. అక్కణ్ణించి వచ్చాక ఇదివరకు పిల్లలకిచ్చే పాలబదులు కప్పుడు టీ నీళ్ళు యివ్వబడుతున్నాయి. ఆ నీళ్ళు తాగాక చిన్నపిల్లలు చదువుకోడానికి కొర్చున్నా వయసువచ్చిన పిల్లలకి ఎన్నిపనులు, చదువుకోడానికి తీరికేదొరకదు. వంటాయనకి ఒక అమ్మాయి కూరలు తరిగియ్యాలి, మరో అమ్మాయి బియ్యం కడిగియ్యాలి, మరో అమ్మాయి మసాలా రుబ్బాలి, వంటతను సిగరెట్టు కాల్చుకుంటూ పిల్లల చేత పనులు చేయిస్తాడు. అదేం అని అడిగే సాహసం లేదు పిల్లలకి. అడిగితే నా వక్కడివల్ల ఈపని అవదు. భోజనం కావాలంటే చెయ్యండి అంటాడు. చెయ్యకపోతే స్కూలు టైముకి అన్నం పెట్టడు. అతనికి సహాయం చెయ్యడానికి పెట్టిన నౌకర్లు ఒకడు మేనేజరు యింట్లో, మరొకరు గుమస్తా యింట్లో చేస్తారు. మిగిలిన వాడు బజారు వంకపెట్టి ఊరంతా తిరిగి పని అయ్యాక వస్తాడు. ఆయాలు సరేసరి చిన్నపిల్లల పోషణకోసం పెట్టిన వాళ్ళు ఆరయినా నిద్రలేవరు. పిల్లలు

ఆకలితో గోలపెడితే నిద్రమత్తుతో రెండు తగిలిస్తారు. స్నానం చేయించడానికి అంత పసిపిల్లలని వంటి రెక్కతో విస విస లాడుతూ లాక్కుపోయి నీళ్ళ గదిలో కూలేస్తారు వాళ్ళ మల మూత్రాలు శుభ్రం చేయాల్సి వస్తే వాళ్ళ కోపం అవధులు దాటుతుంది. దిక్కుమాలిన వెధవలు. ఏ అమ్మకి అబ్బకి పుట్టారో. అడ్డమైన వాళ్ళకి చెయ్యాలి. అంటూ తిట్టూ శాపనార్థాలు పెడుతూనే ఆ పిల్లలని పురుగుల్లా విదిల్చి, కసిరి కొట్టి నానా హింస పెడారు. వాళ్ళు పెట్టే చిత్ర హింసకి అంత పసివాళ్ళు ఏడవటం కూడా మరిచిపోయి బిక్క చచ్చి బిక్కు బిక్కుమని చూడడానికి అలవాటు పడిపోతారు. ఆ చంటిపిల్లల దురవస్థ చూడలేక శరణాలయంలో పెదపిల్లలే వారి సంరక్షణ భారం స్వీకరిస్తారు. తామూ ఒకప్పుడు అంత దయనీయ స్థానంలోనే వుంటూ పెరిగామన్న సత్యం గుర్తించి ఆ పసిపాపల ఆలనా పాలనా వాళ్ళే చేసుకుంటారు. దాంతో ఆయాల పని మరింత సుఖం-స్నానం చేయించడం, పాలు పట్టడం అంతా పిల్లలే చూసుకుంటారు. ఎటొచ్చి పెద్దపిల్లలు స్కూలు కెళ్ళే సమయంలో ఆ పసివాళ్ళకి ఆయాల చేతిలో నరకం తప్పదు. ఆ పసి వాళ్లు ఏడిస్తే పాల బదులు గంజినీళ్ళు పడ్తారు. పసిపాపల కోసం వచ్చే పాలడబ్బా లన్నీ ఏమయిపోయాయి! అని అడిగే నాధుడు లేడు. రోజుకి రెండుసార్లు పాలని పట్టాలి పాలోసీళ్లో పట్టే వాళ్ళకే తెలియదు. అని, గంజి తాగి ఆ పిల్లలు చావకుండా బతక్కుండా పుల్లలాంటి కాళ్లు, చేతులతో ఆకలికి ఎప్పుడూ గీ అని ఏడుస్తుంటారు. కొన్నాళ్ళకి వాళ్ళ పేగులు ఎండిపోయి ఆ ఆకలి వారిని బాధించని స్థితికి చేరుకుంటారు.

పూర్వం పిల్లలకి ఉదయం దొరికే పాలకి బదులు యిప్పుడు కప్పు టీ నీళ్లు దొరుకుతాయి తొమ్మిది గంటలకి ఇదివరకు తినే భోజనం యిప్పుడూ వుంది గాని కప్పులతో రెండు కప్పులు అన్నం- నీళ్ళ పప్పు లేక పులుసు - ఓ కూర మాత్రం వుంటాయి. బజారులో అన్నింటికంటె చవగ్గా దొరికే కూరే ప్రతిరోజూ వుంటుంది. తోటకూరే కూర-అదే పులుసు-లేదంటే వంకాయో-గుమ్మడికాయో- యింత పల్చగా జావలా చేస్తాడు ఆ వంటవాడు- ఆకలికి గిలగిలలాడే ఆ ప్రాణులు అదే అమృతం అన్నట్టు ఆశగా తింటారు. ఉదయం తొమ్మిదికి తిని సాయంత్రం స్కూలు నుంచి రాగానే ఆవురావురుమనే ఆ పిల్లలకి కప్పు టీ - రెండు బిస్కెట్లు - లేదా గోధుమ జావలాంటి ఉప్మా అనే పదార్థం ఓ గరిటె లభిస్తుంది. తిరిగి రాత్రి భోజనం రెండు

కొయ్యముక్కల చపాతీలు, నీళ్ళల్లో తేలే బంగాళాదుంప ముక్కలు రెండు - మజ్జిగ అనబడే తెల్లనీళ్ళల్లో గుప్పెడు అన్నం అదీ భోజనం. తెస్తున్న పదార్థాలు ఏమయ్యాయి అని అడిగేవారు లేరు. కాస్త ఏ ధైర్యసాహసాలు గల పిల్లలో ఏ రోజన్నా ఆకలికి ప్రాణం వుసూరుమని అడిగితే తరువాత వాళ్ళ పాట్లు దేముడి కెరుక! "రోడ్ల మీద అడుక్కుతిన వలసిన దానివి రెండు పూట్ల యింత తింటున్నావు, సంతోషించు- నీ మొహానికి ఈ భోజనం చాలదా, మహారాణిగారికి ప్రత్యేకం వండి వారుస్తాం" లాంటి సూటిపోటి వ్యంగ్యోక్తులతో పనివాళ్ళంతా తిరగబడ్తారు- శిక్షగా మేనేజరుతో చెప్పి ఓ రోజు భోజనం మానిపిస్తారు- లేదంటే ఏ దొంగతనమో-మరే నేరమో అంటగట్టి నలుగు రెదుట నిలబెట్టి శిక్షిస్తారు- ఆ అవమానం, ఆ హింస సహించలేక పిల్లలెవరూ ఏం అడిగే ధైర్యం చెయ్యరు- నిజమే-నిర్భాగ్యులం- ఈ మాత్రం ఆశ్రయం దొరికిందే భాగ్యం అనుకుని నిర్లిప్తంగా బతకడానికి అలవాటు పడతారు.

భోజన ఏర్పాటులు అలా వుంటే కనీసం స్నానం చెయ్యడానికి ఓ సబ్బు ముక్కకూడా దొరకదు. వారానికి ఓసారి గుమాస్తా దయతల్చి ఆడపిల్లలకి ఓ సబ్బు, మగపిల్లలకి ఒక సబ్బు యిస్తాడు-పిల్లలు అదే అపురూపంగా దాంతో ఆదివారంకాస్త తలకడుక్కుని అరిగిపోతుందన్నట్టు కాస కాస్త పాముకుని వళ్ళు రుద్దుకుంటారు. ఆదివారం ఆదివారం పిల్లలంతా బట్టలుతుక్కోవాలి. వంటాయన్ని అడిగి గంగాళం వేడినీళ్ళు పెట్టించుకుని గుమస్తా గారిని బతిమిలాడి చాకలిసోడా ఇప్పించుకుని అందరి బట్టలు సోడాలో నానబెట్టి ఉతుక్కుంటారు. శరణాలయాధికారులు ప్రతి పిల్లకి స్కూలు డ్రస్సు రెండుజతలు యింట్లో కట్టుకుందుకు రెండుజతలు యిస్తుంది. సంవత్సరానికి ఆ నాలుగు బట్టలనే అతి పొదుపుగా వాడుకుని కట్టుకోవాలి పిల్లలు.

శరణాలయంలో జరిగే అక్రమాలు అన్యాయాలు చూసేందుకు ఆపేందుకు ఎవర్నూలేరు. అంచేత ఆ పిల్లలంతా ఒకరికష్టం ఒకరు చెప్పుకుంటూ ఒకరి కొకరు చేదోడు వాదోడుగా ఒక తల్లిబిడ్డలా అక్క-చెల్లి-అన్న-తమ్ముడు అని ఆప్యాయంగా పిలుచుకుంటూ ఏక కుటుంబంలాగ కలిసిమెలిసి వుంటారు. వాళ్ళల్లో అందరికంటె వయసులో పెద్ద అమ్మాయి ఆ పిల్లలందరికి పెదక్క.అందరూ ఆ అమ్మాయి మాట వినాలి.ఆ పిల్ల వాళ్ళందరి మంచి చెడ్డలు చూస్తుంది. ఆ అమ్మాయి చదువయ్యో, పెళ్ళి చేసుకునో వెడితే తరువాత అమ్మాయి పెద్దక్క అవుతుంది. ఎవరెక్కడ

పుట్టారో ఎవరేకులమో గాని ఆ పిల్లలంతా అంతలా కలిసిపోయి పెరగడానికి పరిస్థితులే దోహదం చేస్తాయి.

సంవత్సరానికి ఒకసారి జమీందారుగారు, జమీందారిణితో శరణాలయం చూడడానికి విచ్చేస్తారు. ఆ శుభసమయంలో మాత్రం అనాధాశ్రమం కలకలలాడుతూ ఉంటుంది. జమీందారుగారు వచ్చే ముందు మాత్రం సిబ్బందిలో చైతన్యం వస్తుంది. అంతా చకచక పనులు చేసేసారు. పిల్లలందరిచేత గదులు తుడిపించి కడిగించి–పక్క–బట్టలు పిల్లల బట్టలు చాకలికివేసి తోటంతా శుభ్రం చేయించి వంట గదులు పామించి గిన్నెలు తోమించి–ఓవారం చకచక పనులు జరుగుతాయి. ఆరోజు వంటగదినుంచి ఘుమఘుమ వాసనలు వస్తాయి. శరణాలయం అంతా తిరిగిచూసే జమీందారు దంపతుల సంతృప్తిగా తల ఊపుతారు పిల్లలకి ఆ రోజు పండుగ– జమీందారిణి పిల్లలకి తల ఒక జత బటలు, మిఠాయిలు పంచిపెడుతుంది. ఆ రోజు పిల్లల మోహాలు కళకళలాడాయి. మేనేజరు–గుమాస్తాలు నౌకరు అంతా వినయవిధేయతలువలగపోస్తారు. లెక్కలన్నీ అతిపకడ్బందీగావేసి చూపిస్తారు. జమీందారు సంతృప్తిపడి పిల్లలని ఆశీర్వదించి వెళ్ళిపోతారు. పిల్లల మోహాలు వాడిపోయి కల కరిగి పోయినట్టు నిస్పృహపడ్డారు. మళ్ళీ రాబోయే సంవత్సరం కోసం ఆరాటంగా ఎదురు చూడటం మినహా వారేం చేయగలరు.

ఏడాదికోసారి ఆ మాత్రం అదృష్టానికి కూడా నోచుకోలేదన్నట్టు గత ఏడాదిగా జమీందారు శరణాలయం దర్శించడం లేదు. ఆయన భార్యా బిడ్డలు పోయి దుఃఖంలో మునిగి వున్నారు,

* * * *

మాజీ జమీందారు గంగారావు నలభై ఏళ్ళ మనిషి భారీ విగ్రహం రాజరికపు హుందా అడుగడుగునా కన్పిస్తుంది. చూసే వాళ్ళకు గౌరవం మర్యాదలతో పాటు హడలు పుట్టించేలాగ వుంటారు. అంతకన్నా ముఖ్యం ఆయన మనసు ఒకసారి వెన్నకన్నా మెత్తపడితే అవసరం వచ్చినప్పుడు వజ్రంకన్నా గట్టి పడుతుంది. ఎంత ఔదార్యం సహృదయత వున్నాయో ఆయనలో అంతపట్టుదల మూర్ఖత్వం వున్నాయి. పరువు ప్రతిష్టలకోసం ప్రాణం పెడ్తాడు.

చీకు చింతా లేకుండా అష్ట ఐశ్వర్యాలతో భార్యా బిడ్డలతో హాయిగా సాగిపోయే ఆయన జీవితంలో విధి హఠాత్తుగా చీకటి కురిపించింది.

ప్రతి సంవత్సరం వేసవికి కుటుంబంతో సహా ఆయన ఊటీలో అక్కడ రెండు నెలలు గడుపుతారు. ఆ ఏడాదీ అలాగే కారులో కుటుంబంతో సహా బయలుదేరారు. కాలేజిలో చదువుకుంటూ శెలవులకు వచ్చిన రంగారావు గారి తమ్ముడు మాధవ్‌రావు జమిందారు తల్లితో సహా అందరూ బయలుదేరారు-త్రోవతో కారు లారీకి గుద్దుకొని ఘోర ప్రమాదం జరిగింది. కారు ముందు భాగం అంతా పచ్చడి అయి పక్కకి పల్టీకొట్టి దూరంగా పల్లంలోకి దొర్లిపోయింది. ముందు సీటులో కూర్చున్న డ్రైవరు- మాధవరావు, పదేళ్ళ కొడుకు అక్కడికక్కడే చనిపోయారు. వెనక సీటులో కూర్చున్న రంగారావు - ముసలి జమిందారిణికి కొద్ది దెబ్బలు తగిలాయి. రంగారావు గారి భార్య మోపయిన గాయాలతో స్పృహలేక ఆస్పత్రిలో చేర్చిన స్పృహ రాకుండానే రెండు రోజుల తర్వాత మరణించింది.

భార్యా,బిడ్డ తమ్ముడు పోగానే ఒక్కసారి అంతటి దుఃఖానికి తట్టుకోలేక రంగారావు యించుమించు మతి చలించినట్లు అయిపోయాడు. వృద్ధ జమీందారిణి అయితే అషాకుకి తట్టుకోలేక పక్షవాతంతో మంచం పట్టేసింది.

కలకలలాడే ఆ భవనంలో స్మశాన శాంతి ఆవరించింది. రంగారావు నిర్లిప్తంగా రోజులు వెళ్ళదీస్తున్నారు. కళ్ళు తెరచిన మూసినా ఆయనకి రక్తంమడుగులో ముక్కుపచ్చలారని పదేళ్ళబిడ్డ కనిపిస్తాడు- వళ్ళంతా గాయాలతో తెలివిలోకి రాకుండానే కన్ను మూసిన భార్య కనిపిస్తుంది. ఆయన తల కారు చక్రంలా గిర్రున తిరుగుతుంది. భరించలేని ఆవేదనతో తల రెండు చేతులతో పట్టుకొని కూలిపోతాడాయన. ఆ ఆవేదన, బాధ మరిచి పోవటానికి రోజుల్లా తాగుతు మత్తులో పడివుండడం ఆయన అలవాటు చేసుకున్నాడు.యజమాని దుఃఖాన్నిచూసి ఏమనిచెప్పి ఓదార్చాలోకూడా తెలియక పనివారంతా యింట్లోబిక్కు బిక్కుమని తిరుగుతున్నారు. పోయిన వారందరూ పోగా వున్న ఒక్క కొడుకు స్థితి చూస్తూ జమీందారిణి కన్నీళ్ళు పెట్టుకుని వ్యధ చెందడం మినహా ఏం చెయ్యలేక పోతూంది. ఆ యింట్లో-భార్యబిడ్డలు మసిలిన పరిసరాలలో వుండలేక రంగారావు తరచూ గ్రామం వదలి ఏ ఏ పట్టణాలలో తిరగసాగారు. నెల కిరవై రోజులు అలాపిచ్చిగా ఓ గమ్యం లేకుండా పట్టణంలో తిరుగుతూ-క్లబ్బులనీ, పార్టీలనీ, తన బాధ మరిచి పోవడానికి జీవితంలో ఏర్పడ్డ శూన్యాన్ని మరిచి పోవాలని ప్రయాసపడే వారు

గత ఏడాదిగా రంగారావుగారు ఆ స్థితిలోవున్నారు, కొడుకుని ఎలాగైనా మళ్ళీ